క్లుప్తంగా

ప్లాంటేషన్ సందర్శన

అశ్వాపురం: అశ్వాపురం మండలంలోని ఇర వెండి ఫారెస్ట్ సెక్షన్‌లోని సత్యనీరీయణపురం బీట్‌లో ప్లాంటేషన్‌ను బుధవారం పీసీసీఎఫ్ డోబ్రియల్ సందర్శించారు. ప్లాంటేషన్‌లో పెం చుతున్న మొక్కలను పరిశీలించిన ఆయన.. అక్కడి అధికారులు, సిబ్బందికి పలు సూచన లు చేశారు. ఈయన వెంట సీసీఎఫ్ భీమా నాయక్, డీఎఫ్ఓ రంజిత్ నాయక్ మణుగూరు ఎఫ్ఆర్ఓ ద్వాలియా, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు ఉన్నారు.

ఎక్స్‌గ్రేషియా అందజేత

మణుగూరుటౌన్: మణుగూరు ఏరియా సింగ రేణి కాలరీస్ కంపెనీలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ కరోనాతో మృతి చెందిన బి.శ్రీకాంత్ కుటుంబానికి బుధవారం ఏరియా జీఎం దుర్గం రాంచందర్ ఎక్స్‌గ్రేషియాగా రూ.15లక్షల చెక్కు అందజేశారు. కార్యక్రమం లో ఏరియా డీజీఎం పర్సనల్ ఎస్.రమేష్, పీఓ శ్రీనివాసచారి, టీబీజీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యా క్షుడు వి.ప్రభాకర్‌రావు, సీనియర్ సెక్యూరిటీ అధికారి అబ్దుల్ షబ్బీరుద్దీన్, సీనియర్ పర్స నల్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామదీపికలకు సంఘీభావం

దమ్మపేట: గ్రామదీపికలు చేస్తున్న నిరవధిక సమ్మెకు టీడీపీ నియోజకవర్గ నాయకుడు కట్రం స్వామిదొర సంఘీభావం ప్రకటించారు. బుధవారం కట్రం స్వామిదొర గ్రామ దీపికల దీక్షా స్థలంలో కాసేపు కుర్చున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామదీపికల కోర్కెలు న్యాయపరమైనవే అని, వారికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎండి.వలీపాషా, నార్లపాటి శ్రీనివాసరావు, పల్లెల గాంధీ తదిత రులు పాల్గొన్నారు.

రేపు సర్వసభ్య సమావేశం

చంద్రుగొండ: ఈ నెల 12న మండల ప్రజాప రిషత్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ జిరేవతి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ బాణోత్ పార్వతి అధ్యక్షతన నిర్వహించనున్న అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాల్సిందిగా ఆమె కోరారు.

మంత్రిని కలిసిన నాయకులు

బూర్గంపాడు: జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని బుధవారం పలువురు బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఐటీసీ గెస్ట్‌హౌస్‌లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని, ప్రభుత్వ విప్ రేగా కాం తారావును కలిసిన స్థానిక నాయకులు పుష్పగు చ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఈ కార్య క్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాస రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, కామిరెడ్డి రామకొండారెడ్డి, పాడియం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

మణుగూరురూరల్: తెలంగాణ యునైటెడ్ క్రిస్టి యన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ నేత గోనె సాల్మన్ రాజ్‌కి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని అసోసియేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పగిడిపల్లి జేమ్స్ ప్రభు త్వాన్ని కోరారు. బుధవారం జరిగిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ.. సాల్మన్‌రాజ్ అన్ని జిల్లాల క్రిస్టియన్ల మధ్య ఐక్యతను తెచ్చి సమస్యలపై చొరవ తీసుకుంటారన్నారు. నాయకులు విజ్ఞానరావు, శ్యామ్, సామ్యూల్ రాజ్, కరుణాకర్, యేసేపు పాల్గొన్నారు.

ఎస్సెస్సీలో ఉత్తమ ఫలితాలు

- ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల హవా
- సత్తా చాటిన గురుకులాలు


భద్రాచలం: ర్యాంకర్లను అభినందిస్తున్న లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు

అన్నపురెడ్డిపల్లి: పది ఫలితాలలో మండలంలో 69 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండ లంలోని ఆరు పాఠశాలలో మొత్తం 314 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 218 మంది విద్యా ర్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ సత్య నారాయణ తెలిపారు. ఎర్రగుంట జెడ్పీ పాఠశాల విద్యార్థి కె.గోపిక 9.5 జీపీఏతో మండల టాపర్‌గా నిలిచింది.

దమ్మపేట: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు కలిపి పది ఫలితాల్లో 92 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ కీసర లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మల్కారం, పట్వారిగూడెం, గండుగుల పల్లి, నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, అంకంపాలెం, పెద్దగొల్లగూడెం, పార్కలగండి ఆశ్రమ పాఠశాలల్లో నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కాగా, నాచారం, గొల్లగూ డెం, మల్కారం పాఠశాలలకు చెందిన విద్యార్థులు 9.5 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచారు.

బూర్గంపాడు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పది విద్యార్థులు 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 435 మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. 328 మం ది ఉత్తీర్ణులైనట్లు మండల విద్యాశాఖాధికారి సమ్మయ్య తెలిపారు. సారపాకలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని సయ్యద్ షహీద్‌పాషా 9.8 జీపీఏ సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో మండల టాపర్‌గా నిలిచాడు. బూర్గంపాడులోని మైనారిటీ గురుకుల పాఠశాలలో అత్యధికంగా 95శాతం మంది విద్యార్థు లు ఉత్తీర్ణులయ్యారు.

మణుగూరుటౌన్: మండలంలోని పది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటినట్లు మండల విద్యాశాఖ అధికారి వీరస్వామి తెలిపారు. మొత్తం 918 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 751 మంది ఉత్తీర్ణత సాధించారు. 81.7 శాతంగా ఉత్తీర్ణత నమోదైంది.


లక్ష్మీప్రసన్న (9.0 జీపీఏ)

ములకలపల్లి: పదో తరగతి ఫలితాల్లో ములకలపల్లిలో 54.64 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొత్తం 269 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 147 మంది ఉత్తీర్ణులయ్యారు. సాంఘిక సంక్షేమ గురుకుల బాలిక పాఠశాల విద్యార్థిని ఎం.లక్ష్మీప్రసన్న 9.0 జీపీఏ సాధించి మం డల ప్రథమ స్థానంలో నిలిచింది. ఇదే పాఠశాలకు చెందిన పి.తేజస్వీని, కె.కావ్య, టి.ప్రగతిశ్రీ 8.8 జీపీఏ సాధించి ద్వితీయ స్థానంలో పొందారు.

చంద్రుగొండ: మండలంలోని పది విద్యార్థులు 61.11శాతం ఉత్తీర్ణత సాధించారు. 6 పాఠశాలలకు చెందిన 234 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 143 మంది ఉత్తీర్ణులైనట్లు మండల విద్యాశా ఖాధికారి సత్తెనపల్లి సత్యనారాయణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. చంద్రుగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు గొర్లరేణు 9.3, దారావత్ సుమంత్ 9.3, చిన్నం రఘ రాం 9.2 గ్రేడ్‌లు సాధించారు.

కరకగూడెం: పదో తరగతి వార్షిక ఫలితాల్లో మండ లంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 87.65 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఇన్‌చార్జ్ ఎంఈఓ వీరస్వామి తెలిపారు. మొత్తంగా 81 మంది విద్యార్థులు పరీక్ష రాస్తే 71 మంది ఉత్తీర్ణత సాధించారు.

అశ్వారావుపేటరూరల్: టెన్త్ వార్షిక పరీక్షా ఫలితాల్లో అశ్వారావుపేట మండలం 91 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. మండల వ్యాప్తంగా మొత్తం 18 పాఠశా లల నుంచి 529 మంది పరీక్షలకు హాజరు కాగా వీరిలో 479 మంది ఉత్తీర్ణత సాధించారు. జవహర్ స్కూల్‌కు చెందిన ఎస్.అన్విత, కె.చరణ్ కార్తీక్, సూర్య స్కూల్‌కు చెందిన వి.అంజలిలు 10కి 10జీపీఏ సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానాల్లో నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిలచిన విద్యార్థులను స్థానిక ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి సన్మానించి, స్వీట్లు పంచారు.

అశ్వాపురం: మండలంలోని 7 జిల్లా పరిషత్ హైస్కూళ్లతో పాటు ఒక గిరిజన ఆశ్రమ పాఠశాలకు చెందిన 209 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 132 మంది పాసయ్యారు. 63 శాతం ఉత్తీర్ణత నమో దయ్యింది. అశ్వాపురంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ (ఇంగ్లీష్ మీడియం)కు చెందిన విద్యార్థిని లిఖిత 9.7, మల్లెలమడుగులోని జిల్లా పరిషత్ హైస్కూల్ (ఇంగ్లీష్ మీడియం) విద్యార్థిని ఈ.శ్రావ్య 9.5, అశ్వాపురంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ (తె లుగు మీడియం) విద్యార్థిని ఎస్.త్రివేణి 8.7 జీపీ ఏలు సాధించి మండలంలో ప్రథమ, ద్వితీయ, తృ తీయ స్థానాలలో నిలిచారు.

పెరిగిన ఉత్తీర్ణత..

గుండాల: గతంలో కంటే ఈ విద్యాసంవత్సరంలో పదో తరగతి వార్షిక పరీక్షల్లో గుండాల, ఆళ్లపల్లి మం డలాల్లో ఉత్తీర్ణశాతం పెరిగింది. ఆళ్లపల్లిలో 92శాతం , గుండాలలో 86శాతంగా ఉత్తీర్ణత నమోదైంది. గుం డాల మండలం కాచనపల్లి బాలికల పాఠశాలకు చెం దిన పాయం అమూల్య, కుంజ తేజశ్రీ, కొడెం స్పం దనలు 9.0 జీపీఏతో మండల టాపర్లుగా నిలిచారు. ఆళ్లపలి మండలం కేజీబీవీలో పూనెం శాలిని 8.5 కారం స్పందన 8.5, హైస్కూల్ నుంచి ఎండీ.తైరీన్ 8.2 జీపీఏతో మండల టాపర్లుగా నిలిచారు.

తగ్గిన ఉత్తీర్ణతా శాతం


డింపుల్ స్వప్న (9.7 జీపీఏ)


అంకిత (9.2 జీపీఏ)

దుమ్ముగూడెం: పది ఫలితాల్లో మండలంలో గత ఏడాది 86 శాతంతో ఉత్తీర్ణులగా.. ఈ ఏడాది 70 శాతంతో సరిపెట్టారు. 598 మంది పరీక్షలు రాయగా 421 మంది పాస్ అయ్యారు. నర్సాపురం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ముళ్లపూడి డింపుల్ స్వప్న 9.7 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. ఆశ్రమ పాఠశాలల స్థాయిలో కే రేగుబల్లి ఆశ్రమ పాఠశాలకు చెం దిన జి.అంకిత 9.2 జీపీఏ మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది.

చర్ల: పదో తరగతి పరిక్షా ఫలితాల్లో చర్ల మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లో గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణతా గణనీయంగా పడిపోయింది. గత ఏడాది మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 70 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈసారి 49 శాతానికే పరిమితమైంది. ఈ ఏడాది 278 మంది విద్యార్థు లకు గాను 135 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధిం చారు. కుదునూరు, చినమిడిసిలేరులోని జెడ్పీ హైస్కూళ్లు 67 శాతం ఉత్తీర్ణతతో ముందు వరుసలో నిలవగా, పెదమిడిసిలేరులోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, చర్లలోని బాలికల జెడ్పీహెచ్ఎస్ 38 శాతం ఉత్తీర్ణత సాధించి చివరి స్థానంలో నిలిచాయి.

కాగా, మండలంలోని గురుదేవ్ విద్యాలయం, రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం పాఠశాలల విద్యార్థు లు ప్రతిభ కనబరిచారు. అత్యధిక జీపీఏ సాధించిన విద్యార్థులను తహసీల్దార్ బి.భరణిబాబు, ఎంఈఓ జుంకీలాల్ అభినందించారు.

భద్రాచలం: భద్రాచలం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పది ఫలితాల ఉత్తీర్ణతా శాతం దారు ణంగా పడిపోయింది. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి 153 మంది పరీక్ష రాయ గా.. 91 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. దీంతో మండలంలో 59.47గా ఉత్తీర్ణతా శాతం నమో దైంది. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలకు చెందిన బచ్చు జెస్మిత 9.2, భవ్యశ్రీ 9.0 జీపీఏలను సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రధానోపా ధ్యాయురాలు పద్మ తెలిపారు. అదేవిధంగా మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాలలో 97 శాతం ఉత్తీర్ణత నమో దయిందని ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్ తెలిపారు. వీరిలో మనోజ్ కుమార్ 9 జీపీఏను సాధించినట్లు పేర్కొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో..


ఎం.హన్విక (10 జీపీఏ)

మరోవైపు ప్రైవేటు పాఠశాలల్లోనూ విద్యార్థుల హవా కొనసాగింది. క్రాంతి విద్యాలయానికి చెందిన ముత్యాల శ్రీ భాగ్య 9.8, చింతాడి శివ సాయి కౌశిక్ 9.8 జీపీ ఏలతో ప్రథమ స్థానం లో నిలిచారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాస్ రావు, కరస్పాండెంట్ సమతలు అభినందించారు. అదేవిధం గా సెయింట్ పాల్స్ పాఠశాలకు చెందిన ఎం.హ న్విక పది జీపీఏను సాధించగా, 97 శాతం విద్యార్థు లు ఉత్తీర్ణులయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ కె.అబ్ర హం, ప్రధానోపాధ్యాయురాలు రాధామంజరి తెలిపారు. చైతన్య పాఠశాలలో నవ్య 10 జీపీఏ, ఏడుగురు 9.8 జీపీఏలను సాధించినట్లుగా పాఠ శాల ప్రిన్స్‌పాల్ మధు తెలిపారు.

భద్రాచలంలోని లిటిల్ ఫ్లవర్స్‌కు చెందిన టిఎస్ఎస్‌హెచ్ వంశీధర్ 9.5, డి.శ్రావిక 9.0, సీహెచ్ ప్రియ 8.7, తన్మై కుమారి 8.5 లతో పాటు మరికొంత మంది ఉత్తమ జీపీఏలను సాధించారు. ఈ మేరకు వీరిని పాఠశాలలో జరిగిన కార్యక్రమం లో డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు, మాగంటి రమేష్ బాబులు సత్కరించి అభినందించారు. కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ


కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

దమ్మపేట: స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారు లకు అందజేశారు. బుధవారం మండల కేంద్రం లోని తహసీల్ కార్యాలయంలో ప్రజాప్రతినిధుల సమక్షంలో ఎమ్మెల్యే చేతులమీదుగా 42 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం దమ్మపేటలో పలు శుభకార్యక్రమాల్లో పాల్గొని పలువురికి ఆశీర్వచనాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు రావు జోగేశ్వర రావు, జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు, దారా యుగంధర్, తహసీల్దార్ స్వామి, యార్లగడ్డ బాబు, పానుగంటి చిట్టిబాబు తదితరు లు పాల్గొన్నారు.

‘ప్రజలను దోచుకుంటున్న పాలకపక్షాలు’

ములకలపల్లి: కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ ఎస్ ప్రభుత్వాలు ప్రజలను దోచుకుంటున్నాయని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ముద్దా భిక్షం విమర్శించారు. మండలపరిధిలోని జగన్నాథపురంలో బుధవారం నిర్వహించిన సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా అనుబం ధ సంఘాలైన అఖిలభారత ప్రగతిశీల రైతుసంఘం , అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సం ఘాల పాల్వంచ డివిజన్ నిర్మాణ జనరల్‌బాడీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. సం ఘాల జిల్లా అధ్యక్షుడు కల్లూరి కిషోర్, అమర్లపూడి రాము నూతన కమిటీని ప్రకటించారు. రైతుసం ఘం అధ్యక్షుడిగా ఒగ్గెల ప్రసాద్, ప్రధాన కార్యద ర్శిగా నకిరకంటి నాగేశ్వరరావు, కార్మిక సంఘం అధ్యక్షుడిగా కుర్సం ముత్యాల రావు, ప్రధాన కార్య దర్శిగా పోతుగంటి లక్ష్మణ్ ఎన్నికయ్యారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నూపా భాస్కర్, జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ, ఎంపీటీసీలు నూపా సరోజిని, మడకం విజయ తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థినికి అభినందన


విద్యార్థిని లోహిత రెడ్డిని అభినందిస్తున్న నోడల్ అధికారి సులోచనా రాణి

భద్రాచలంఅర్బన్: ప్రభుత్వం మంగళవారం విడు దల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో జిల్లా టాపర్‌గా నిలిచిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని లోహిత రెడ్డిని జిల్లా నోడల్ అధికారి సులోచన రాణి బుధ వారం శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏజెన్సీ కేంద్ర మైన భద్రాచలంలో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ పరిక్ష ఫలితాలలో జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిన లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థల యాజమాన్యా నికి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబుతో పాటు ఉపాధ్యాయులు బషీర్ తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల నిరసనకు మద్దతు


జేపీఎస్‌ల సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న మల్టీపర్పస్ యూనియన్ నాయకులు

దుమ్ముగూడెం: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 13 రోజులుగా చేస్తున్న సమ్మెకు మండలంలోని మల్టీప ర్పస్ వర్కర్లు, గ్రామ పంచాయతీ వర్కర్ల యూనియన్ నాయకులు సంఘీభావం తెలిపారు. బుధవారం సమ్మె శిబిరాన్ని సందర్శించి జేపీఎస్‌ల తో కూర్చున్నారు. కార్యక్రమంలో మల్టీపర్పస్ వర్కర్లు తోకల నరేష్, కల్లూరి వెంకటేష్, ఇర్ప రామ కృష్ణ, కల్లూరి కామరాజు, సోడి రమేష్, ఇరకం వీరాస్వామి, కల్లూరి సునీత, సొందె జానకి తదితరు లు పాల్గొన్నారు.

వికసించిన ‘మే’ పుష్పాలు


వికసించిన మే పుష్పాలతో జ్యోతి ప్రియాంక

భద్రాచలం: ప్రధానంగా మే నెలలోనే వికసించే మే పుష్పాలు భద్రాచలంలో వికసించాయి. కేవలం ఒకటి, రెండు పుష్పాలకే పరిమితమయ్యే ఈ పుష్పం .. భద్రాచలంకు చెందిన కుసిని జ్యోతి ప్రియాంక ప్రత్యేకమైన అభిరుచితో అనేకం విరబూశాయి. ఈమె గార్డెనింగ్‌పై ఉన్న మక్కువతో దేశవిదేశాల నుంచి అనేక రకాలైన మొక్కలను తీసుకొచ్చి పెంచుతున్నారు.

అందులో భాగంగా ఈ పుష్పాలను గత ఆరు సంవత్సరాలుగా పెంచుతున్నట్లు ఆమె ‘సాక్షి’కి తెలిపారు. స్కాడోక్సస్ మల్టీఫ్లోరస్ (గతంలో హేమంతస్ మల్టీఫ్లోరస్) అనే జాతీయ నామం కలిగిన ఈ మొక్క సెనెగల్, సోమాలియా, దక్షిణాఫ్రి కా వరకు ఉప-సహారా ఆఫ్రికాలోని చాలా ప్రాం తాలతో పాటుగా అరేబియా ద్వీపకల్పం ఎక్కువగా దర్శనమిస్తుందని పేర్కొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగాల శ్రీనివాసరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది మార్చి 26న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన పవర్ లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ పోటీలలో సిటీ స్టైల్ క్రీడాకారుడు గాలి రామ్మోహనరావు బంగారు పతకాన్ని సాధించాడని పేర్కొన్నారు. ఈ పోటీ లలో ఉత్తమ ప్రతిభ కనభరిచిన రామ్మోహన్‌రావును చెన్నైలో ఈ నెల 11 నుంచి 14 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసిన్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రావుకి సిటీ స్టైల్ జిమ్ కోచ్ రామిరెడ్డి, తంతరపల్లి వసంతరావు, వీరారెడ్డి తదితరులు అభినంద నలు తెలిపారు.

ఫుట్‌బాల్ సమ్మర్ క్యాంప్ ప్రారంభం

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని అన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఉచితంగా ఫుట్‌బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను బుధవారం టౌన్ సీఐ నాగరాజు రెడ్డి ప్రభుత్వ కళాశాల మైదానంలో ప్రారంభించారు. ఈ సంద ర్భంగా సీఐ నాగరాజు విద్యార్థులతో కలిసి కొంత సేపు ఫుట్‌బాల్ ఆడారు. పట్టణంలోని సీనియర్ ఫుట్‌బాల్ ప్లేయర్లు అందరూ కలిసి ఈ క్యాంప్‌ను నిర్వహిస్తున్నారని సీఐ నాగరాజు రెడ్డి కోరారు. వేసవిలో పిల్లలు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని ఆయన తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపునకు పిల్లలను ప్రోత్సహి స్తున్న తల్లిదండ్రులను, క్యాంప్ నిర్వాహకులను సీఐ నాగరాజు రెడ్డి అభినం దించారు. కార్యక్రమంలో పిల్లలు, సీనియర్ భద్రాచలం ఫుట్‌బాల్ ప్లేయర్లు పాల్గొన్నారు.

‘భగీరథ’ సమస్యను పరిష్కరించండి

దుమ్ముగూడెం: మండలంలోని నర్సాపురం గ్రామంలో మూడు సంవత్స రాలుగా మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా కావట్లేదని, పలుమార్లు స్థానిక అధికారులకు సమస్యను విన్నవించినా ఫలితం శూన్య మని బీఎస్పీ ప్రధాన కార్యదర్శి కొప్పుల నారాయణ విమర్శించారు. బుధ వారం బహుజన సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ ఏఈ రాము, గ్రామ సర్పంచ్ వర్షా శివరామకృష్ణలను కలిసి ఈ సమస్యపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నర్సాపురం గ్రామంలో భగీరథ నీరు అందించాలని, ఇతర గ్రామాల్లో వేసవి దృష్ట్యా నీటి కొరత లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో ఆ పార్టీ మండల కార్యదర్శి పోడుతూరి రవీంద్ర ప్రసాద్, మండల కోశాధికారి కనుకు సాగర్, నర్సాపురం మాజీ ఎంపీటీసీ కనుకు వెంక ట్రామయ్య, కనుకు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.